

కొండపాక(కుకునూరుపల్లి) : మాజీ మంత్రి హరీశ్‌రావు అరెస్ట్‌ను ఖండిస్తున్న బీఆర్ఎస్ నాయకులు



చేర్యాలలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు



వర్గల్ : మీడియాతో మాట్లాడుతున్న బీఆర్ఎస్ మండల నాయకులు




దుబ్బాకలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు



నంగనూరు : మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

# ప్రశ్నిస్తే అరెస్టులా..

## రాష్ట్రంలో నిరంకుశపాలన కొనసాగుతున్నది : బీఆర్ఎస్ నేతలు

తొగుట, డిసెంబర్ 5 :హా మీలను అమలు చేయాలని ప్రశ్నిస్తున్న గొంతుకలను ప్రభుత్వం అరెస్టులు చేస్తూ గొంతు నొక్కే ప్రయత్నం చేస్తున్నదని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు జీడిపల్లి రాంరెడ్డి విమర్శించారు. తోగుటలో ఆయన మాట్లాడారు.

**పాలన అస్తవ్యస్తం**

కొండపాక(కుకునూరుపల్లి), డిసెంబర్ 5 : ప్రజా పాలన అస్తవ్యస్తంగా మారిందని, ప్రశ్నిస్తే అక్రమ అరెస్టులు చేస్తున్నారని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు అంబటి బాలచందర్‌గౌడ్ అన్నారు. కొండపా కలో గురువారం ఆయన మాట్లాడారు. నాయకులు రేపాక యాదగిరి, తిప్పారం హరీశ్‌కుమార్, చెన్న రమేశ్, ఎర్రబోయిన మల్లేశం తదితరులు ఉన్నారు.

**సిద్దిపేటలో..**

సిద్దిపేట, డిసెంబర్ 5 : ఎమ్మెల్యే హరీశ్ రావును ప్రభుత్వం అక్రమంగా అరెస్ట్ చేయడం దుర్మార్గమని బీఆర్ఎస్ నాయకులు మర్పల్లి శ్రీనివాస్ గౌడ్, కూర బాల్ రెడ్డి అన్నారు. సిద్దిపేటలో వారు మాట్లాడారు. ఆరు గ్యారంటీలను అమలు చేసేదాకా ప్రభుత్వంపై పోరాడుతూనే ఉంటామన్నారు.

**దుబ్బాకలో..**

దుబ్బాక,డిసెంబర్ 5 : బీఆర్ఎస్ నేతలపై అక్రమ కేసులు పెట్టి, ఇబ్బందులకు గురి చేయడం హేయమైన చర్య అని బీఆర్ఎస్ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు గుండెల్లి ఎల్లారెడ్డి, నాయకులు రొట్టె రాజమౌళి మండిపడ్డారు. దుబ్బాకలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. నాయకులు ఆస యాదగిరి, స్వామి, రామస్వామి, కిషన్‌రెడ్డి, భూంరెడ్డి, బండి రాజు, లచ్చయ్య, ఖలీల్, సంజీవ్‌రెడ్డి,ప్రభాకర్ తదితరులు ఉన్నారు.

**చేర్యాలలో..**

చేర్యాల, డిసెంబర్ 5 : అధికారంలోకి వచ్చినప్పటి నుంచి సీఎం రేవంత్‌రెడ్డి బీఆర్ఎస్‌ను అణిచివేయాలని కుట్రలు, కుతంత్రాలతో పాలన కొనసాగిస్తున్నాడని, బీఆర్ఎస్ టౌన్ అధ్యక్షుడు ముస్త్యాల నాగేశ్వర్‌రావు,ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ పుర్మ వెంకట్‌రెడ్డి, కౌన్సిలర్ పచ్చిమడ్ల సతీశ్ అన్నారు. పట్టణంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. నాయకులు ముస్త్యాల బాల్‌నర్సయ్య, ఎర్రోల్ల రామచంద్రం,కొండయ్య, టౌన్ సెక్రటరీ బూరగోని తిరుపతిగౌడ్, భూమిగారి రాజేందర్ పాల్గొన్నారు.

**గజ్వేల్‌లో..**

గజ్వేల్, డిసెంబర్ 5: అక్రమ కేసుల అరెస్టుతో ప్రజాస్వామ్యాన్ని ప్రభుత్వం అపహస్యం చేస్తున్నదని నిర్బంధాలతో ప్రశ్నించే గొంతులనుఅపలేరని ఏఎంసీ మాజీ మాదాసు శ్రీనివాస్ అన్నారు. గజ్వేల్‌లో ఆయన మాట్లాడారు. ప్రజాపాలన పేరుతో అధికారంలోకి వచ్చిన రేవంత్‌రెడ్డి పాలనలో అడుగడుగున హక్కులను కాలరాస్తు రాజ్యాంగ విలువలను మంటగలుపుతున్నదన్నారు.

**వర్గల్‌లో..**

వర్గల్,డిసెంబర్ 5 : మాజీ మంత్రి హరీశ్‌రావును అక్రమంగా అరెస్టు చేయడం అప్రజాస్వామ్యమని బీఆర్ఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు దేవగనిక నాగరాజు, ప్యాక్స్‌చైర్మన్ రామకృష్ణారెడ్డి, వర్గల్ మండల అధ్యక్షుడు వేలూరి వెంకట్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో వారు మాట్లాడారు.

**జగదేవపూర్‌లో..**

జగదేవపూర్, డిసెంబర్ 5 : మాజీ మంత్రి హరీశ్‌రావు, ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డిల అరెస్టు అప్రజస్వామికమని మాజీ కో-ఆప్షన్ సభ్యుడు ఎక్బాల్ విమర్శించారు. మండల కేంద్రంలో ఆయన మాట్లాడారు.

**ఎమ్మెల్యేల అరెస్ట్ అప్రజాస్వామికం**

బెజ్జంకి, డిసెంబర్ 5: మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు, హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డిపై అక్రమ కేసులు పెట్టి అరెస్టు చేయడం అప్రజాస్వామికమని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పాకాల మహిపాల్‌రెడ్డి అన్నారు. వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

**రాజాకీయంగా ఎదురుకోలేకనే..**

మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు, ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డిని రాజకీయంగా ఎదుర్కొనే దమ్ము లేక కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమంగా కేసులు పెట్టి అరెస్టు చేస్తుందని, వారిని వెంటనే విడుదల చేయాలని బీఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు బిగుళ్ల మోహన్ డిమాండ్ చేశాడు. మండల కేంద్రంలో స్థానిక విలేకరులతో మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రజల పార్టీ అని ప్రజల హక్కుల కోసం అహర్నిశలు పోరాటం చేస్తుందన్నారు. సమావేశంలో నాయకులు రావుల రాజు, బొర్ర సురేశ్, కొరివి తిరుపతి, చతవేణి మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

### అరెస్టు అప్రజాస్వామికం



హుస్నాబాద్, డిసెంబర్ 5 : మాజీ మంత్రి హరీశ్‌రావు అరెస్టు అప్రజాస్వామికమని మాజీ ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్ తీవ్రంగా ఖండించారు. ప్రజలు కాంగ్రెస్ వి ధానాలను గమనిస్తున్నారని, త్వరలోనే గుణపాఠం చెప్తారని అన్నారు. అరెస్టులు బీఆర్ఎస్ నాయకులకు కొత్తకాదని, ఎన్ని కేసులు పెట్టినా ఎన్నిసార్లు అరెస్టు చేసినా ప్రజల సమస్యల కోసం నిరంతరం పోరాటాలు చేయడమే లక్ష్యంగా ముందుకు వెళ్తామన్నారు.

# ఆర్థిక సాయం

మిరుదొడ్డి, డిసెంబర్ 5 : మండల కేంద్రమైన మిరుదొడ్డి టౌన్ పోలీస్ స్టేషన్‌లో 20 ఏండ్లుగా నక్క బాల పోచయ్య అటెండర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. ఇటీవల నక్క బాల పోచయ్య సతీమణి నక్క లిగమ్మ అనారోగ్యంతో మృతి చెందింది. గురువారం మిరుదొడ్డి ఎస్సై బి.పరుశరాములు పోలీసు సిబ్బందితో కలిసి బాల పోచయ్యను పరామర్శించి, రూ.11 వేలు ఆర్థిక సాయంతో పాటు బియ్యం అందజేశారు. సిబ్బంది ప్రమోద్ కుమార్, బాలకిషన్, రవి తదితరులు ఉన్నారు.

# సీసీ కెమెరాలతో నేరాలు తగ్గుముఖం

కొండపాక(కుకునూరుపల్లి), డిసెంబర్ 5 : సీసీ కెమెరాలతో నేరాలు తగ్గుముఖం పడుతాయని కుకునూరుపల్లి ఎస్సై శ్రీనివాస్ అన్నారు. గురువారం కుకునూరుపల్లి టిప్పర్ యూనియన్ అధ్యక్షుడు తమ సంఘం తరపున సీసీ కెమెరాల ఏర్పాటుకు రూ. 20 వేలు ఎస్సై శ్రీనివాస్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్సై శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటు చేసుకోవాలన్నారు. సీసీ కెమెరాల కోసం విరాళం ఇచ్చిన టిప్పర్ యూనియన్ సభ్యులను ఎస్సై అభినందించారు.

# బాలిక ఆత్మహత్య

మద్దూరు(ధూళిమిట్ట), డిసెంబర్ 5: పురుగుల మందు తాగి చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి బాలిక మృతి చెందిన సంఘటన మద్దూరు మండలంలోని లద్నూర్‌లో గురువారం చోటు చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. అస్మిత(15) గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతుంది. ఈ నెల 3న మధ్యాహ్నం ఇంట్లో ఎవరూ లేని సమయంలో మందు తాగింది. కుటుంబ సభ్యులు వరంగల్ ఎంజీఎంకు తరలించగా చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మృతి చెందింది. బాలిక ఆత్మహత్యకు గల కారణాలు తెలియరాలేదు.

# ఉరివేసుకొని ఆత్మహత్య

అక్కన్నపేట, డిసెంబర్ 5 : మండలంలోని అంతకపేట గ్రామానికి చెందిన చిలుముల ప్రకాశ్ (30) జీవితంపై విరక్తి చెంది గురువారం ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. అక్కన్నపేట ఎస్సై విజయభాస్కర్ తెలిపిన వివరాల ప్రకారం.. గ్రా మానికి చెందిన చిలుముల శంకరయ్య చిన్నకుమారుడు ప్రకాశ్‌కు వరంగల్ జిల్లా మడికొండకు చెందిన లావణ్యతో వివాహం జరిగింది. వీరికి ఓ కుమారుడు. కొన్నేండ్లుగా తరుచూ భార్యభర్తల మధ్య గొడవలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో లావణ్య కుమారుడిని తీసుకొని పుట్టింటికి వెళ్లింది. అక్కడ పోలీస్ స్టేషన్‌లో కేసు పెట్టడంతో కోర్టు చుట్టు తిరుగుతున్నాడు. దీనికి తోడు ప్రకాశ్ తాగుడుకి బానిసయ్యాడు. బుధవారం రాత్రి ఇంట్లో ప్రకాశ్ ఉరివేసుకున్నాడు. గురువారం ఉద యం గమనించిన తల్లిదండ్రులు పోలీసులకు సమాచారం అందించారు. పోస్టుమా ర్టం నిమి త్తం మృతదేహన్ని హుస్నాబాద్ ప్రభుత్వ దవాఖానకు తరలించారు. మృతు డి తం డ్రి ఫిర్యాదు మేరకు కేసు నమో దు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# గన్నీబ్యాగుల చోరీ

మద్దూరు(ధూళిమిట్ట), డిసెంబర్ 5 : ధూళిమిట్ట మండలంలోని బైరాన్‌పల్లి గ్రామ రైతు వేదికలో భద్రపర్చిన గన్నీబ్యాగులను గుర్తు తెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రానికి సంబంధించిన గన్నీ బ్యాగులను నిర్వాహకులు స్థానిక రైతు వేదికలో భద్రపరిచారు. ఈ క్రమంలో రైతు వేదిక కిటికీ అద్దాలు ధ్వంసం చేసి అందులో నుంచి సుమారు 30 గన్నీ బ్యాగులను ఎత్తుకెళ్లారు. దీనిపై గురువారం కొనుగోలు కేం ద్రం నిర్వాహకులు మద్దూరు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

# ప్రభుత్వం తీరు సరికాదు..

**ఎఫ్‌డీసీ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి**



గచ్చిబౌలి స్టేషన్‌లో హరీశ్‌రావుతో ప్రతాప్‌రెడ్డి

గజ్వేల్, డిసెంబర్ 5: మాజీ మంత్రి హరీశ్‌రావును అక్రమంగా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని ఎఫ్‌డీసీ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి అన్నారు. గచ్చిబౌలి పోలీస్‌స్టేషన్‌లో హరీశ్‌రావును కలిసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. అసమర్థ సీఎం రేవంత్‌రెడ్డి అక్రమ అరెస్టులకు హరీశ్‌రావు బయపడరన్నారు. తెలంగాణ ఉద్యమంలో వందలాది కేసులను గతంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పెట్టిందని, అయినా ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాధించే వరకు కేసీఆర్ వెన్నుండి ఉద్యమానికి ఊపిరి పోసిన నాయకుడు హరీశ్‌రావు అని అన్నారు. అరెస్టు చేయడం సిగ్గుచేటన్నారు.

# మత్తు పదార్థాల నివారణకు కృషి చేయాలి

హుస్నాబాద్, డిసెంబర్ 5: గంజాయి తదితర మత్తు పదార్థాల నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, ఎక్కడైనా వాడినట్లు, విక్రయిస్తున్నట్లు తెలిస్తే వెంటనే సమాచారం ఇవ్వాలని సీఐ కే శ్రీనివాస్ కోరారు. గురువారం హుస్నాబాద్ పట్టణంలోని పలు దుకాణాలవద్ద, పట్టణ శివారులోని పలు అనుమానిత ప్రాంతాల వద్ద జాగిలాలతో గంజాయి, ఇతర మత్తు పదార్థాల ఆనవాళ్ల కోసం గాలింపు చేశారు. ఎస్ఐ తో ట మహేశ్, పోలీసు సిబ్బంది, డాగ్ స్క్వాడ్ బృందం పాల్గొన్నారు.

**ఉజ్వల భవిష్యత్‌కు బాటలు వేసుకోవాలి**

మద్దూరు(ధూళిమిట్ట), డిసెంబర్5: ఉజ్వల భవిష్యత్ కోసం విద్యార్థులు కష్టపడి చదువుకోవాలని చేర్యాల సీఐ శ్రీను అన్నారు. మద్దూరులోని కస్తూర్బా పాఠశాలలో మహిళల రక్షణ చట్టాలుపై అవగాహన కల్పించారు.

# టెంకంపేటలో పారిశుధ్యం అస్తవ్యస్తం

రాయపోల్,డిసెంబర్ 5 : గ్రామాల్లో పారిశుధ్యం నివారణకు ప్రభుత్వం కృషి చేస్తుందని చెబుతున్నప్పటికి ఆచరణలో అమలు కావడం లేదు. రాయపోల్ మండలంలోని టెంకంపేట గ్రామంలో పారిశుధ్యం పనులు అస్తవ్యస్తంగా మారాయి. దీంతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మురుగు కాలువలు తీయకపోవడంతో దోమ లు స్వైరవిహారం చేస్తున్నాయని, రాత్రిపూట వీధి దీపాలు వెలగడం లేదని గ్రామస్తులు వాపోతున్నారు. గ్రామానికి పర్మినెంట్ పంచాయతీ సెక్రటరీ ఉన్నప్పటికీ అతడు లీవ్‌లో ఉన్నండగా ఇన్‌చార్జి సెక్రటరీ నియమించారు. అతడు గ్రామానికి వారం రోజులకోసారి వస్తుండడంతో గ్రామంలో నెలకొన్న సమస్యలు పరిష్కారం కావడం లేదని గ్రాస్తులు మండిపడుతున్నారు. అసలే సీజనల్ వ్యాధులు అప్పై



టెంకంపేటలో అపరిశుభ్రంగా మురుగు కాల్వలు

మురుగు కాల్వలో చెత్తాచెదారం నిండడంతో వ్యాధులకు గురయ్యే ప్రమాదముందని, అధికారులు స్పందించి పారిశుధ్యం పనులను చేపట్టాలని కోరుతున్నారు.

# గురుకులాలను భ్రష్టు పట్టిస్తున్న సర్కార్

- విద్యాశాఖకు మంత్రి లేకపోవడం విడ్డూరం
- గురుకుల విద్యాలయాన్ని సందర్శించిన బీఆర్ఎస్వీ బృందం




చేర్యాల గురుకుల పాఠశాలలో బీఆర్ఎస్వీ నాయకులు

చేర్యాల, డిసెంబర్ 4 : సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాలను కాంగ్రెస్ సర్కారు భ్రష్టు పట్టిస్తున్నదని, వసతులు, భోజనం సరిగా లేకపోవడంతో విద్యార్థులు ఖాళీ కడుపులతో విద్యను కొనసాగించ లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు జింకల పర్వతాలు యాదవ్, జంగిటి కమలాకర్ ఆరోపించారు. బీఆర్ఎస్ చేపట్టిన గురుకుల బాటలో భాగంగా గురువారం బీఆర్ఎస్వీ నాయకుల బృందం పట్టణంలోని ఎస్సీ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల(కళాశాల)ను సందర్శించారు. ఈ సందర్భంగా గురుకుల్లో నెలకొన్న సమస్యలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఇప్పటికైనా విద్యాశాఖ మంత్రిని నియమించాలని కోరా రు. నాయకులు మంగోలు చంటి, శివగారి అంజయ్య, కోతి దాసు, ఏర్పుల మహేశ్, రాజేశ్, యాట భిక్షపతి, శ్రీశైలం, తాండ్ర సాగర్, అవుశర్ల కిశోర్ తదితరులు పాల్గొన్నారు.

**మద్దూరులో హాస్టళ్లను సందర్శించిన నేతలు**

మద్దూరు(ధూళిమిట్ట), డిసెంబర్ 5 : గురుకులాలతో పాటు వివిధ హాస్టళ్లలలో అరకొర వసతుల మధ్య చదువుకుంటున్న విద్యార్థులకు బీఆర్ఎస్వీ అండగా ఉంటుందని, విద్యార్థులు బీఆర్ఎస్వీ హెల్ప్‌లైన్ నెంబర్ 8522044336కు ఫోన్‌చేసి సమస్యలను దృష్టికి తీసుకురావాలని బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు జంగిటి కమలాకర్, జింకల పర్వతాలుయాదవ్ అన్నారు. బీఆర్ఎస్వీ రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన 'గురుకుల బాట' కార్యక్రమంలో భాగంగా మద్దూరు మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాల, మోడల్ స్కూల్‌లను బీఆర్ఎస్వీ బృందం సందర్శించింది. తొలుత కస్తూర్బా పాఠశాలలో ప్రవేశం లేదని ఎస్‌వో స్వప్న బీఆర్ఎస్వీ నాయకులకు అడ్డుపడగా వారి మధ్య వాగ్వాదం జరిగింది. కొంతసేపటి తర్వాత ఇరువురికి మాత్రమే పాఠశాలలోకి అనుమతినిచ్చారు. ఈ సందర్భంగా కమలాకర్, పర్వతాలు విలేకరులతో మాట్లాడుతూ కస్తూర్బా, మోడల్ స్కూళ్లలో పరిస్థితులు అధ్వన్నంగా తయారైనట్లు ఆవేదన వ్యక్తం చేశారు. నాయకులు ఏర్పుల మహేశ్, బీఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షుడు గూడ రవీందర్‌రెడ్డి, సోషల్ మీడి యా అధ్యక్షుడు మాచర్ల రఘు, బీఆర్ఎస్వీ నాయకులు రమేశ్, పిడిశెట్టి గౌరీశ, పవన్, సుజిత్, ఆకుల రాజేశ్‌గౌడ్, తాండ్ర సాగర్, తాండ్ర ఆంజనేయులు పాల్గొన్నారు.

**నంగునూరులో..**

నంగునూరు, డిసెంబర్ 5 : మండల పరిధిలోని నర్మెటలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని బీఆర్ఎస్వీ నాయకులు పరిశీలించారు. విద్యార్థుల సమస్యలు తెలుసుకునేందుకు వెళ్లగా.. సిబ్బంది తాళాలు వేయడంతో గేట్ బయట నుంచే వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. నాయకులు పరుశరాములు, యాదగిరి, భిక్షపతి ఉన్నారు.



మద్దూరు మోడల్ స్కూల్‌లో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న బీఆర్ఎస్వీ నాయకులు

# యోగా సాధనతో సంపూర్ణ ఆరోగ్యం

**మున్సిపల్ కమిషనర్ ఆశ్రిత్ కుమార్**

సిద్దిపేట, డిసెంబర్ 5 : భారతీయ సంస్కృతిలో యోగా ఒక అద్భుత శాస్త్రమని సిద్దిపేట మున్సిపల్ కమిషనర్ ఆశ్రిత్ కుమార్ చెప్పారు. సిద్దిపేట రూబీ నెక్లెస్ రోడ్డు ఆవరణలో గురువారం మున్సిపల్ అధికారులకు, సిబ్బందికి ఏర్పాటు చేసిన ప్రత్యేక యోగా శిబిరంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అందరితో కలిసి సాధన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుతున్న సమాజంలో రకరకాల కాలుష్యాలు పెరిగిపోతున్నాయని, ఆరోగ్య సమస్యలు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. సిద్దిపేటను అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలుపు తూ అవార్డులను గెలుచుకోవడానికి పనిచేస్తున్న మున్సిపల్ సిబ్బందికి ఉచితంగా యోగా శిక్షణ ఇస్తామని చెప్పారు.



యోగా చేస్తున్న మున్సిపల్ అధికారులు

జాతీయ యోగా అవార్డు గ్రహీత ప్రముఖ యోగా గురువు తోట సతీశ్ – సంధ్య ఆధ్వర్యంలో ప్రాణాయామం మొదలగు అంశాల్లో శిక్షణ ఇచ్చారు. వ్యాస మహర్షి యోగా సొసైటీ అధ్యక్షుడు నిమ్మ శ్రీనివాస్‌రెడ్డి, యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ చిప్ప ప్రభాకర్, స్వామి, కరుణాకర్‌రెడ్డి , నరేశ్, గోపి తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలల్లో మెరుగైన విద్యను అందించాలి

బెజ్జంకి, డిసెంబర్ 5: ప్రభుత్వ పాఠశాలల్లో మరింత మెరుగైన విద్యను అందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని డీఈవో శ్రీనివాస్‌రెడ్డి సూచించారు. మండల కేంద్రంలోని బాలికల, బేగంపేట, దాచారం ఉన్నత పాఠశాలలు, బెజ్జంకి, దాచారం, నర్సింహులపల్లి, తలారివానిపల్లి ప్రాథమిక పాఠశాలలను తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజన తయారీలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఆయన వెంట ఎంఈవో మహాలక్ష్మి, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు శ్రీరాములు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సీఆర్పీలు ఉన్నారు.

**నంగునూరులో..**

నంగునూరు, డిసెంబర్ 5 : మధ్యాహ్న భోజనం అందించే విషయంలో నిర్లక్ష్యంగా వహిస్తే చర్యలు తప్పవని జిల్లా విద్యాధికారి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. నంగునూరు మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడారు. పరిసరాలతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తూ వంటలు చేయాలన్నారు. ఎంఈవో దేశిరెడ్డి, ప్రధానోపాధ్యాయుడు రామస్వామి, ఇతర ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.



బేగంపేటలో విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న డీఈవో శ్రీనివాస్‌రెడ్డి

# భూసారాన్ని కాపాడుకోవాలి

- వ్యవసాయాధికారులు
- మృత్తిక దినోత్సవం సందర్భంగా రైతులకు అవగాహన

మిరుదొడ్డి, డిసెంబర్ 5 : పల్లెల్లోని రైతులు తమ వ్యవసాయ పొలాల్లో భూసార పరీక్షలు చేయించుకొని అధిక దిగుబడి సాధించాలని వ్యవసాయ శాఖ మిరుదొడ్డి మండల ఏవో బోనాల మల్లేశం అన్నారు. గురువారం మిరుదొడ్డి టౌన్‌లో ప్రపంచ నేల (మృత్తిక) దినోత్స వం సందర్భంగా రైతులకు అవగాహన కల్పించారు. ఏఈవో రేఖ ఉన్నారు.

**అడవులను రక్షించాలి**

ప్రజలు అడవులను రక్షిస్తే చెట్లు భూమి పైన ఉన్న సమస్త జీవ కోటికి ప్రాణాధారంగా నిలుస్తాయని ఫారెస్టు రేంజ్ అధికారి సందీప్ కుమార్ అన్నారు. మిరుదొడ్డి మండలంలోని కొండాపూర్ జడ్పీ పాఠశాలలో నిప్పు అటవీకి ముప్పు అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజలు చెట్లను పెంచడం అలవర్చుకోవాలని కోరారు. హెచ్ఎంలు స్వప్న రెడ్డి, అనురాధ, ఫారెస్టు సెక్షన్ అధికారి మల్లేశం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**మద్దూరులో..**

మద్దూరు(ధూళిమిట్ట), డిసెంబర్ 5 : మద్దూరు మండల కేంద్రంలోని రైతువేదికలో వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో ప్రపంచ మృత్తిక దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవో రామకృష్ణ మాట్లాడుతూ భూమిసారవంతంగా ఉండేందుకు రసాయనిక ఎరువుల స్థానంలో సేంద్రియ ఎరువులను వాడాలని సూచించారు. ఏఈవోలు రాజు, అఖిల్, రాధిక, అనూష, సిబ్బది, రైతులు పాల్గొన్నారు.



కొమురవెల్లి రైతువేదికలో రైతులకు మట్టిపై అవగాహన కల్పిస్తున్న అధికారులు

**జగదేవపూర్‌లో..**

జగదేవపూర్, డిసెంబర్5 : ప్రతి ఒక్కరూ భూమిని, భూసారాన్ని కాపాడటం ద్వారా మానవ మనుగడ కొనసాగుతుందని మండల వ్యవసాయ అధికారి వసంతరావు సూచించారు. మండలంలోని తీగుల్, చాట్లపల్లి, తి మ్మాపూర్, జగదేవపూర్ రైతువేదికల్లో రైతులకు అవగాహన కల్పించారు. మాజీ ఎంపీటీసీ మహేశ్, వ్యవసాయ విస్తరణ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

**కొండపాకలో..**

కొండపాక(కుకునూరుపల్లి), డిసెంబర్ 5 : మృత్తిక దినోత్సవాన్ని పురస్కరించుకొని కుకునూరుపల్లి మండల కేంద్రంలోని రైతువేదికలో మండల వ్యవసాయాధికారి గోవిందారాజు రైతులకు అవగాహన కల్పించారు. భూసార పరీక్ష కేంద్ర వ్యవసాయాధికారి అనిల్, ఏఈవో శ్రీహరి, రైతులు పాల్గొన్నారు.

**మట్టిని ప్రేమిదాం.. రక్షిద్దాం**


సిద్దిపేట టౌన్,డిసెంబర్ 5 : పారిశ్రామిక కాలుష్యం మూలంగా మట్టి కలుషితమవుతుంది. మట్టిని రక్షించే బాధ్యత అందిరిపైన ఉందని సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ అయోధ్యరెడ్డి అన్నారు. కళాశాలలో మృత్తిక దినోత్సవాన్ని నిర్వహించారు. అధ్యాపకులు డాక్టర్ జగదీశ్వరాచారి, రామ్‌కుమార్, వెంకటేశ్, సిబ్బంది పాల్గొన్నారు.

**కొమురవెల్లిలో..**

కొమురవెల్లి, డిసెంబర్ 5 : నేలలను కాపాడుకుందామని కొమురవెల్లి మండల వ్యవసాయాధికారి వెంకట్రావమ్మ అన్నారు. ప్రపంచ మృత్తిక దినోత్సవాన్ని పురస్కరించుకొని కొమురవెల్లి మండల కేంద్రంలోని రైతువేదికతో పాటు మర్రిముచ్చాల రైతు వేదికలో రైతులకు అవగాహన కల్పించారు.

**సహజ ఎరువుల వినియోగాన్ని పెంచాలి**

ములుగు, డిసెంబర్ 5: సహజ ఎరువుల వినియోగాన్ని పెంచుతూ క్రమంగా కృత్రిమ ఎరువుల వాడాకాన్ని నిరోదించాలని జిల్లా వ్యవసాయధికారి రాధిక అన్నారు. ప్రపంచ మృత్తిక దినోత్సవాన్ని పురస్కరించుకొని ములుగు, తునికి బొల్లారం, కొక్కొండ రైతు వేదికల్లో రైతులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఏవో ప్రగతి, ఏఈవోలు పృథ్వీ, నివేదిత, రైతులు ఉన్నారు.



కుకునూరుపల్లి రైతువేదికలో రైతులకు అవగాహన కల్పిస్తున్న వ్యవసాయాధికారులు

# ఓపెన్ స్కూల్‌లో 11 తేదీ వరకు అడ్మిషన్లు

హుస్నాబాద్‌టౌన్, డిసెంబర్ 5 : ఓపెన్ స్కూల్‌లో చేరేందుకు ఈనెల 11వ తేదీ వరకు అడ్మిషన్లు పొడిగించినట్లు ఓపెన్ స్కూల్ జిల్లా కో–ఆర్డినేటర్ వెంకటస్వామి అన్నారు. హుస్నాబాద్ బాలుర ఉన్నతపాఠశాలలో గురువారం ఓపెన్‌స్కూల్ పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు వీరారెడ్డి, అసిస్టెంట్ కో–ఆర్డినేటర్ వి. వెంకట రమణారెడ్డి, మార్కండేయ, తదితరులు ఉన్నారు.

# కో-ఆపరేటివ్ డైరెక్టర్ మృతి

కోహెడ, డిసెంబర్ 5 : కోహెడ ప్రాథమిక సహకార సంఘ డైరెక్టర్ బానోతు బాలు అనారోగ్యంతో మృతిచెందారు. గురువారం బ్యాంక్ చైర్మన్ పేర్యాల దేవేందర్ రావు కుటుంబాన్ని పరామర్శించారు. పాలక వర్గ సభ్యులు సురేందర్‌రెడ్డి, గొండ తిరుపతి, బద్దం కొండల్‌రెడ్డి, బొమ్మల కొండల్ రెడ్డి, సీఈవో మల్లికార్జున్ ఉన్నారు.

# ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్స్ నూతన కార్యవర్గం ఎన్నిక

తొగుట, డిసెంబర్5 : సిద్దిపేట జిల్లా అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్స్ సిద్దిపేట జిల్లా నూతన కార్యవర్గాన్ని గురువారం ఎన్నుకున్నారు. ఈ నూతన కార్యవర్గాన్ని రాష్ట్ర అధ్యక్షుడు బండి శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించగా, జిల్లా అధ్యక్షుడిగా శ్రీ నాగరాజు, కార్యదర్శి మల్లోజి ,సహాధ్యక్షుడిగా అరుణ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

यूनियन बैंक ऑफ इंडिया
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (భారత ప్రభుత్వరంగ సంస్థ)

**అస్సెట్ రికవరీ శాఖ**
# 249/3RT, మొదటి అంతస్తు,
S.R. నగర్ మెయిన్ రోడ్, హైదరాబాద్-500 038.

**ఇ–వేలం అమ్మకం ప్రకటన**

(సెక్యూరిటీ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002లోని రూల్ 8(6)కు నిబంధన చూడండి)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)కు నిబంధనతో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ–వేలం అమ్మకం ప్రకటన. దిగువ తెలిపిన రుణగ్రహీత(లు) మరియు హామీదారు (లు) నుండి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు దిగువ తెలిపిన బకాయిలు రాబట్టుకొనుట కొరకు సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టిన/ఛార్జ్ చేసిన, **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** (సెక్యూర్డ్ క్రెడిటార్) అధీకృత అధికారిచే లాంఛనప్రాయ/భౌతిక స్వాధీనం చేసుకోబడిన దిగువ వివరించిన స్థిరాస్తి **''ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలా''** మరియు **''అక్కడ ఏమున్నదో అదే''** ప్రాతిపదికన దిగువ తెలిపిన తేదీన విక్రయించబడుతుందని సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా రుణగ్రహీత/లు మరియు హామీదారు/లకు ఇందుమూలముగా తెలియజేయడమైనది. రిజర్వు ధర, బయానా దిగువ తెలియజేయబడినవి:

1 **రుణగ్రహీత పేరు మరియు చిరునామా: శ్రీ వూడెం శేఖర్ రెడ్డి తండ్రి రాజి రెడ్డి,** ఇం.నెం. 5–31, నర్సన్నపేట్ గ్రామం, జగదేవ్‌పూర్ మండలం, చేబర్తి, సిద్దిపేట్ జిల్లా, 502279. **హామీదారు: మదుగారి రజినీకాంత్, తండ్రి మదుగారి లక్ష్మణ్ రావు,** ఇం.నెం. 1–115, అనంతరావుపల్లి, గజ్వేల్ మండలం, సిద్దిపేట్–502278.
స్థిర సెక్యూర్డ్ ఆస్తిని విక్రయించుట ద్వారా రాబట్టుకోవలసిన సెక్యూర్డ్ రుణం: **31.10.2024 నాటికి రూ. 30,29,702.99 మరియు తదుపరి వడ్డీ, వ్యయాలు మరియు ఖర్చులు.**

**విక్రయించబడు స్థిర సెక్యూర్డ్ ఆస్తుల వివరణ**

**శ్రీ వూడెం శేఖర్ రెడ్డి తండ్రి రాజి రెడ్డి** కి చెందిన, సర్వే నెం.231/ఎ2/1, చేబర్తి గ్రామం, మర్కూక్ మండలం, సిద్దిపేట్ జిల్లా–502279లో 16,758.50 చ.గజాలు విస్తీర్ణపు వ్యవసాయేతర భూమి యావత్తు, **సరిహద్దులు:** ఉత్తరం: వూడెం శ్రీనివాస్ రెడ్డి భూమి, దక్షిణం: భూకల కిష్టయ్య భూమి, తూర్పు: రోడ్, పడమర: భూకల పర్వతాలు భూమి.

రిజర్వు ధర: రూ.1,18,00,000/- బయానా: రూ.18,00,000/- బిడ్ పెంపుదల రూ.1,80,000/-

**ఇ-వేలం తేది మరియు సమయం: 24-12-2024, మ॥ 12.00 గం. నుండి సా॥ 5.00 గం. మధ్య**
(10 నిమిషాల అపరిమిత ఆటో ఎక్స్‌టెన్షన్స్‌తో) ఇ–వేలం వెబ్‌సైట్- https://ebkray.in

**బయానా దాఖలు కొరకు ఆఖరి తేది: వేలం ప్రక్రియలో పాల్గొనుటకు ముందులోగా డిపాజిట్ చేయవలెను.**

మొబైల్ నెం. మరియు చెల్లుబాటగు ఇ–మెయిల్ ID ఉపయోగించి https://ebkray.inలో రిజిస్టర్ అవ్వండి. రిజిస్ట్రేషన్ మరియు లాగిన్ మరియు బిడ్డింగ్ రూల్స్ కొరకు https://ebkray.in యొక్క హోం పేజ్‌లో ఏర్పాటు చేసిన బయ్యర్ మ్యానువల్ లింక్‌ను దర్శించండి. విచారణల కొరకు సంప్రదించండి: 8291220220 ఇ–మెయిల్ ID support.ebkray@psballiance.com. ఇ–వేలం అమ్మకం ప్రొసీడింగ్స్‌లో పాల్గొనుటకు మరియు వారి బిడ్లను దాఖలు చేసేముందు వేలం అమ్మకం యొక్క సవివరమైన నియమనిబంధనల కొరకు బిడ్డర్లు వెబ్‌సైట్ https://www.unionbankofindia.co.in/auction-property/view-auction-property.aspx మరియు www.unionbankofindia.co.inను చూడవలసిందిగా బిడ్డర్లకు సూచించడమైనది. గెలుపొందిన బిడ్డరు ఇ–బిడ్డింగ్ ప్రక్రియ ముగిసిన తరువాత ఇ–మెయిల్ ద్వారా తెలియజేయబడును. ఆసక్తిగల బిడ్డరు సంప్రదించగలరు: అధీకృత అధికారి, 249/3RT, 1వ అంతస్తు మెయిన్ రోడ్డు SR నగర్, హైదరాబాద్ – 500038, **మొబైల్ నెం. 9987321173 / 9885599551.**

**సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)/ రూల్ 9(1) క్రింద చట్టబద్ద 15 రోజుల అమ్మకం ప్రకటన**
పైన తెలిపిన తేదీన ఇ–వేలం అమ్మకం నిర్వహించుట గురించి సదరు రుణం యొక్క రుణగ్రహీత/లు మరియు హామీదారు/లకు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)/రూల్ 9(1) క్రింద నోటీసుగా కూడా దీనిని పరిగణించవలెను.

తేది: 03-12-2024, ప్రదేశం: హైదరాబాద్. అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ శాఖ.